క్లుప్తంగా

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ కిల్లి ఉషారాణి

పొందూరు: మండలంలోని తుంగపేట గ్రామంలోని బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ కిల్లి ఉషారాణి మంగళవారం శంకుస్థాప చేశారు. స్పీకర్ తమ్మినేని సీతారాం చొరవతో 8 లక్షల నిధులతో మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పప్పల వేణుగోపాలరావు, మండల జేసీఎస్ కన్వీనర్ బాడాన కృష్ణారావు, నాయకులు బొడ్డేపల్లి ప్రసాదరావు, కూన లక్ష్మణరావు, బొడ్డేపల్లి బాలకృష్ణ, పైడిపోలయ్య తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పారాయణం



భగవద్గీత పారాయణం చేసిన గీతా మండలి సభ్యులు

నరసన్నపేట: మెళియాపుట్టులోని రాధామాధవ స్వామి ఆలయంలో మంగళవారం భగవద్గీత పారాయణం చేశామని నరసన్నపేటకు చెందిన గీతా మందిరం నిర్వాహకుడు సూరిబాబు తెలిపారు. గీతా మండలి సభ్యులు 28 మంది పాల్గొన్నట్లు తెలిపారు. శ్రావణ మాసం సందర్భంగా పురాతన వేణుగోపాలస్వామి క్షేత్రాలకు వెళ్లి భగవద్గీతను పారాయణం చేస్తున్నామన్నారు. భగవద్గీతలోని 18 అధ్యాయాలను 18 శ్రీకృష్ణ క్షేత్రాల్లో పారాయణం చేసేందుకు సంకల్పించామన్నారు. ఇప్పటివరకు ఏడు ఆలయాల్లో పూర్తిచేశామన్నారు.

ఇంటింటికీ తాగునీరు



తురకపేట సెంటర్‌లో బోరు తవ్వుతున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత ప్రజల ఇంటి వద్దకే తాగునీరు అందివ్వటమే లక్ష్యంగా పనిచేస్తున్నారని వైస్ ఎంపీపీ తలసముద్రం కుమారి అన్నారు. మండలంలోని తురకపేట సెంటర్‌లో జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా బోరు తీయించే పనులు పూర్తి చేయించామన్నారు. ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మొదటి విడతగా జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ తాగునీరు అందించామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తలసముద్రం శోభన్‌బాబు ఉన్నారు.

ప్రత్యేక కార్యాచరణతో ఉత్తమ ఫలితాలు



కంప్యూటర్ లాబ్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఓ పడగాలమ్మ

పాతపట్నం: విద్యార్థులు సాంకేతిక విద్యను అలవర్చుకోవాలని టెక్కలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ అన్నారు. పాతపట్నం ప్రభుత్వ మోడల్ స్కూల్‌ను మంగళవారం తనిఖీ చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ట్యాబ్‌లు, కంప్యూటర్లు, డిజిటల్ బోధనను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయా లన్నారు. వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. నోట్‌పుస్తకాలు, ప్రాజెక్టు వర్కు, సైన్స్ ల్యాబ్, మాథ్స్ ల్యాబ్‌ను పరిశీలించారు. ప్రిన్సిపాల్ రత్నకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీముఖలింగేశ్వరుడి తిరువీధి



పార్వతీపరమేశ్వరులను తిరువీధి నిర్వహిస్తున్న అర్చకులు

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో వెలిసిన మధుకేశ్వరుడిని భాద్రపదమాసం మంగళవారం భహుళ ఏకాదశి సందర్భంగా తిరువీధి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పార్వతీపరమేశ్వరుల ఉత్సవ మూర్తులను అలంకరించి పల్లకిలో ఆశీనులుగా చేశారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ భక్తులు హారతులిచ్చారు. అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



బూర్జ: కొరగాంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



సరుబుజ్జిలి: రొట్టవలసలో మందులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



బూర్జ: కొరగాంలో పౌష్టికాహారాన్ని ప్రదర్శిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



పోలాకి: ప్రియాగ్రహారంలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

ఆరోగ్యాంధ్రప్రదేశే ప్రభుత్వ ధ్యేయం



నరసన్నపేట: యారబాడులో కంటి తనిఖీలను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పాతపట్నం: పెద్దసీదిలో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: యారబాడులో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ బి.మీనాక్షి



సరుబుజ్జిలి: రొట్టవలసలో పౌష్టికాహారాన్ని ప్రదర్శిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి భరోసానిస్తోంది. గ్రామగ్రామాన నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో రోగులకు ఆరోగ్య తనిఖీలు చేయడంతోపాటు, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని జిల్లా కేంద్రాస్పత్రికి రిఫర్ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తున్నారని, 45 రోజులపాటు అందుబాటులో ఉండే ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



మెళియాపుట్టి: వసుంధరలో వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: కొరపాంలో మందుల పంపిణీని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్



పొందూరు: పొందూరులో ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు



కొత్తూరు: గొట్టిపల్లిలో మందులు పంపిణీ చేస్తున్న వైస్సార్‌సీపీ నాయకులు



నరసన్నపేట: యారబాడులో వైద్య శిబిరానికి తరలివచ్చిన గ్రామస్తులు



హిరమండలం: కిట్టలపాడులో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్.ఎన్.పేట: చొర్లంగిలో వైద్యులతో మాట్లాడుతున్న సీతంపేట ఐటీడీఏ డీఎంఓ సత్యనారాయణ

చంద్రబాబు ఆర్థిక నేరస్తుడు

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్



మాట్లాడుతున్న చిరంజీవినాగ్

ఆమదాలవలస రూరల్: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ సీఎం చంద్రబాబుని ఆర్థిక నేరస్తుడిగా గుర్తించడం వల్లే సీఐడీతో దర్యాప్తు జరుగుతోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. పట్టణంలోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. న్యాయస్థానం పరిధిలో కేసు దర్యాప్తు జరుగుతుంటే దీనిపై టీడీపీ నాయకులు బహిరంగంగా మాట్లాడటం సరికాదన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ న్యాయస్థానాల గురించి వక్రభాష్యంగా మాట్లాడటం మంచిపద్ధతి కాదన్నారు. చంద్రబాబు అరెస్ట్ గురించి టీడీపీ నాయకులు ఇష్టారాజ్యంగా విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. రాజధాని, ఇంగ్లిష్ మీడియం, అమరావతి భూముల విషయంలో న్యాయస్థానం ద్వారా స్టేలు తెచ్చుకున్న టీడీపీ అప్పట్లో న్యాయం జరిగిందని సంబరాలు చేసుకుందన్నారు. ఇప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అన్యాయం జరిగిందని న్యాయస్థానాన్ని విమర్శించడం సరికాదన్నారు. కూన రవికుమార్ ప్రజలను తప్పుదోవ పట్టించడానికే నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఆర్థిక నేరస్తుడిని వెనకేసుకుని రావడం సరికాదని, వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

మౌలిక వసతుల కల్పనపై ఆరా



జెమినివలస గ్రామస్తులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి

జలుమూరు: మండలంలోని ఎస్టీమాకివలస, జెమినివలస గ్రామాల్లో విద్యుత్, వైద్యం, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను ఐటీడీఏ సీతంపేట పీఓ కల్పనాకుమారి మంగళవారం పరిశీలించారు. ఆ గ్రామాలను సందర్శించి స్థానిక అధికారులతో మాట్లాడారు. ఎస్టీమాకివలసలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి బాలింతలు, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. కేంద్రంలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. వెంటనే విద్యుత్ ఏర్పాటు చేయాలని సీడీపీఓ హెచ్.కె.కామక్షిని ఆదేశించారు. జెమినివలస గ్రామంలో పలువురి వైద్య సహాయం అందించాలని ఎంఎల్‌హెచ్‌పీకి సూచించారు. ఈ గ్రామంలో ఉపాధి పనులు కల్పించలేదా అని ఎంపీడీఓను అడిగారు. వెంటనే వారికి జాబ్‌కార్డులు మంజూరుచేసి పనులు కల్పించాలని ఏపీఓకు ఆదేశించారు. ఎంపీడీఓ ఎల్.వి.అప్పారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

మెళియాపుట్టి: మండలంలోని ఐదు గ్రామవలంటీర్ పోస్టులకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించామని ఎంపీడీఓ పడాల చంద్రకుమారి తెలిపారు. కేరాసింగి, జాడుపల్లి, వసుంధర, పెద్దపద్మాపురం, పెద్దలక్ష్మీపురంలో ఒక్కొక్క పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయన్నారు. ఇంటర్వ్యూలకు ఏడుగురు హాజరయ్యారన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు రేపు

పాతపట్నం: పాతపట్నం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తల నియామకానికి సబంధించి ఈ నెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు సీతంపేట ఐటీడీఏలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ మేరకు పాతపట్నం ఐసీడీఎస్ ప్రాజెక్టు పీఓ విమలారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాతపట్నం, మెళియాపుట్టి మండలాల్లోని అంగన్‌వాడీ పోస్టులకు నోటిఫికేషన్ వేశామన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.

అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం



మాట్లాడుతున్న ఎంపీపీ ఈశ్వరమ్మ

మెళియాపుట్టి: మండలంలో జోరుగా ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజా ప్రతినిధులకు సమాచారం అందజేయడానికి అధికారులకు సమయంలేదా? అని పలువురు సభ్యులు అధికారులను ప్రశ్నించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ అధ్యక్షతన మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలుశాఖల పనితీరు, ప్రజలకు జరుగుతున్న లబ్ధిని శాఖలవారీగా అధికారులు వివరించారు. ప్రజారోగ్యభద్రత గుర్చి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో.. ప్రజాప్రతినిధులను భాగసామ్యం చేయాలని పలువురు సభ్యులు అన్నారు. ఆరోగ్య సురక్షకు సంబంధించి సచివాలయాల స్థాయిలో ముందస్తు సమావేశాలు నిర్వహించాలన్నారు. ఎంపీడీఓ చంద్రకుమారి బదులిస్తూ.. ప్రతీ విషయాన్ని కార్యదర్శులకు తెలియజేస్తూ ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని ఆదేశాలు ఇస్తున్నామన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వీటిని పత్రికలు, గ్రామ వలంటీర్లు, వివిధ రూపాలలో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బైపోతు ఉదయ్ కుమార్, కోఆప్షన్ సభ్యుడు భాస్కరదాస్, వైస్ ఎంపీపీ ఆదినాయుడు, రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ సవర ఈశ్వరమ్మ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాధవరావు, ఏఓ దానకర్ణుడు, ఎంఈఓ దేవేంద్రరావు, ఎంపీడీఓ కార్యాలయ పరిపాలనా అధికారి తిరుపతి పట్నాయక్, ఏఈ కళ్యాణ్, ఏపీఓ రవి, ఏపీఎం లలిత, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వ పాఠశాలలు, విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎంకె మిశ్రో అన్నారు. లక్ష్మీనర్సుపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడి నుంచి ఇంటికి వచ్చిన పిల్లలు ఉదయం, సాయంత్రం ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులు తెలుసుకోవాలన్నారు. సెల్‌ఫోన్, టీవీలకు దూరంగా ఉంచాలన్నారు. పాఠశాల హెచ్ఎం జీఎం ప్రాత్రో, కమిటీ చైర్‌పర్సన్ కవిత పత్రి, ఉప సర్పంచ్ అశోక్ పాణిగ్రహి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస మండల సెక్షన్ పరిధి రోడ్డు క్రాసింగ్‌ల వద్ద విద్యుత్ స్తంభాల మార్పిడి, తీగలు బుధవారం సరిచేయనున్నారు. ఈ మేరకు ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. బొడ్డేపల్లిపేట సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న అక్కులపేట, మండాది, ఈసర్లపేట, గాజులకొల్లివలస, జొన్నవలస, రామచంద్రాపురం, పొన్నాంపేట, మునగవలస గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. ఈ అంతరాయాన్ని వినియోగదారులు గమనించాలన్నారు.

మెళియాపుట్టిలో..

మెళియాపుట్టి: మండలంలోని స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు బుధవారం అంతరాయం ఏర్పడనున్నట్లు టెక్కలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శంకరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 33 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతుల నిర్వహణ నేపథ్యంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

సంక్షిప్తంగా..

ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడి ఆదా

ఎల్.ఎన్.పేట: ప్రకృతి వ్యవసాయం సాగు విధానం అలవాటు చేసుకోవడంతో రైతులకు పెట్టుబడి తగ్గుతుందని ప్రకృతి వ్యవసాయం ఎల్.ఎన్.పేట యూనిట్ ఇన్‌చార్జి బి.లలిత, ఎంటీ సూర్యనారాయణ అన్నారు. మండలంలోని యంబరాం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సాగు విధానంలో జిల్లేడు ద్రావణం తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లేడు ద్రావణం పిచికారీ చేసుకోవటం వల్ల పంటకు పొటాష్ ఖర్చు తగ్గుతుందన్నారు. పంటను ఆశించే రసం పీల్చే పురుగును నివారించుకోవచ్చన్నారు. 20 కిలోల జిల్లేడు ఆకులు, పది లీటర్ల ఆవుమూత్రం, 200 లీటర్ల నీటిలో వేసి నాలుగు రోజుల పాటు మురగబెట్టాలన్నారు. ఇలా వచ్చే జిల్లేడు ద్రావణంతో తెగుళ్లు నివారించుకోవచ్చన్నారు. రైతుకు రూ.3 వేలకు పైగా పెట్టుబడి ఆదా అవుతుందన్నారు.

నాడు–నేడు పనులపై ప్రత్యేక దృష్టి

హిరమండలం: మనబడి నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎంఈఓలు కె.రాంబాబు, టి.షన్ముఖరావు అన్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో పాఠశాలల హెచ్ఎంలు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎంఈఓలు మాట్లాడుతూ ఇప్పటివరకు చేపట్టిన నాడు–నేడు పనులకు అయ్యే ఖర్చులు, జమలు కచ్చితంగా ఉండాలన్నారు. ఖర్చు చేసిన బిల్లులు పూర్తి స్థాయిలో అప్‌లోడ్ చేయాలన్నారు. దస రాసెలవల్లోగా నాడు–నేడు పనులు పూర్తిస్థాయిలో జరిగేలా చూడాలన్నారు. హెచ్ఎంలు కేశవరావు, దాలయ్య, కృష్ణవేణి, సీఆర్పీలు పాల్గొన్నారు.

నాడు–నేడు పనుల పరిశీలన

బూర్జ: మండలంలోని లక్కుపురం ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ కర్నేన దీప సందర్శించారు. నాడు–నేడు పనుల్లో భాగంగా మొదటి ఫేజ్‌లో చేపట్టిన పనులు మంగళవారం పరిశీలించారు. మరుగుదొడ్లలో రన్నింగ్ వాటర్ సరిగ్గా రాకపోవడాన్ని, చేతులు, భోజనం ప్లేట్లు శుభ్రం చేసేందుకు ఏర్పాటు చేసిన పైపులైన్లు పాడై నీరు వృథాగా పోతుండటాన్ని గమనించారు. ప్రధాన గేట్ ఊడిపోవడం, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణంలో లోపాలు గుర్తించారు.

నాడు–నేడు పనులు పూర్తిచేయాలి

నరసన్నపేట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాడు–నేడు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఎంఈఓలు శాంతారావు, దాలినాయుడు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో హెచ్ఎంలతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. మండలంలో 38 స్కూళ్లలో రెండో విడత పనులు జరుగుతుండగా.. ఇప్పటివరకు 38 శాతం మేర పనులు అయ్యాయని, మిగిలిన పనులు కూడా నిధులు ఉన్నంత మేరకు పూర్తిచేయాలన్నారు. సర్వశిక్షా అభియాన్ ఏఈ చంద్రమౌళి మాట్లాడుతూ ప్రస్తుతం స్కూళ్ల ఖాతాల్లో రూ.10 వేల వరకు నిధులు ఉన్నాయని, వీటిని ఖర్చు చేయాలన్నారు. మిగిలిన నిధులు రావాల్సి ఉందన్నారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులతో ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని మెట్టూరు బిట్–2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు అన్నారు. మండలంలోని మెట్టూరు బిట్–2లో ఉన్న అడవికొత్తూరు పాఠశాల తల్లిదండ్రుల సమావేశాన్ని హెచ్ఎం జి.వి.రమణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మనబడి నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసిన విషయాలను వివరించారు. ప్రాథమిక విద్య నుంచే ఇంగ్లిష్ మీడియం బోధనతో విద్యార్థులు భవిష్యత్‌లో ప్రపంచంతో పోటీపడే సామర్థ్యం వస్తుందన్నారు. కడుము జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీఎంసీ చైర్మన్ బూరాడ రమేష్ అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశాన్ని హెచ్ఎం టి.తిరుమలరావు నిర్వహించారు. విద్యార్థులు ప్రతీరోజు ఇంటి వద్ద చదివేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. విద్యతోపాటు పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లేడు కషాయం తయారీపై అవగాహన

హిరమండలం: మండలంలోని నౌగూడ గ్రామంలో రైతులకు జిల్లేడు కషాయం తయారీపై మంగళవారం అవగాహన కల్పించారు. జిల్లేడు ఆకులతో కషాయం తయారుచేసే విధానాన్ని ప్రకృతి వ్యవసాయంపై ఎంసీఆర్‌పీ రాములమ్మ వివరించారు. దీనిని పంటలపై పిచికారీ చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియజేశారు.

రేపటినుంచి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

ఆమదాలవలస: ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు పట్టణంలోని పలు అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వార్డులలో ముందస్తుగా వైద్య సిబ్బంది సర్వే నిర్వహించారన్నారు. ఈ సర్వే ఆధారంగా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు, ఉచితంగా పరీక్షలు నిర్వహించేందుకు వైద్య శిబిరాలను వార్డు సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 12న లక్ష్మడుపేట, కృష్ణాపురం, వెంగళరావు కాలనీ, లక్ష్మీనగర్ వార్డుల్లో, 17న మోణింగివారి వీధి 1, 2 వార్డుల్లో, 19న మెట్టక్కివలస 1, 2, గేదెలవానిపేటలో, 20న చింతాడ, గేటు వార్డుల్లో వైద్య శిబిరాలు ఉంటాయన్నారు.

నిందితుడిని అరెస్ట్ చేయాలని డిమాండ్



ఎస్ఐకి వినతిపత్రం అందజేస్తున్న ఐక్యవేదిక ప్రతినిధులు

నరసన్నపేట: మండలంలోని తామరాపల్లికి చెందిన ముచ్చ గణేశ్‌పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని నరసన్నపేట ఎస్సీ ఐక్య వేదిక విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం నరసన్నపేట ఎస్ఐ సింహాచలంకు ఐక్య వేదిక సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఐక్యవేదిక అధ్యక్షుడు ఎం.అప్పలనాయుడు, సభ్యులు గవరయ్య, కె.సూర్యనారాయణ మాట్లాడుతూ దళితులపై దాడులను ఖండించారు. వెంటనే నిందితుడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గణేశ్‌కు ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందించాలని కోరారు. జి.త్రినాథరావు, హెచ్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.